రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 83. జయ జయ శ్రీకరి

ప॥ జయ జయ శ్రీకరి - సుర పూజితా

జయ జయ శుభకరి - సకల లోకనుతా ॥జయ॥

చ॥1 కమల నాభుని హృదయ పీఠమున

కొలువైన దేవీ కామదాయినీ

సకల చరాచర నిఖిల జగతికి

సిరుల నొసంగు సాగరపుత్రి

జయప్రదాయిని జగదేక శక్తి ॥జయ॥

చ॥2 మంగళ మంజుల మృదులహాసిని

చండ కిరణమయి చంద్ర సోదరి

సర్వ పాపహరి సాధువశంకరి

శ్రీచక్ర సంచారి సర్వశుభకరీ

సన్మతిదాయిని త్రైలోక్య జననీ! ॥జయ॥